

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## నిజామాబాద్
## కామారెడ్డి

శుక్రవారం 31 అక్టోబర్ 2025 6 పేజీలు

సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి


# రైతన్నను నిండా ముంచేసిన
# "మొంథా" తుఫాన్



సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:



గత రెండు రోజులుగా తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షానికి అన్నదాతలను అతలాకుతలం చేసింది. గత పక్షం రోజుల నుండి రైతన్నలు వరి పంటను కోసి వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల సెంటర్‌కు తరలించి అరబోశారు. గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో రైతులు కోసిన వరి పంట ధాన్యం మంగళవారం రాత్రి నుండి గురువారం ఉదయం వరకు కురిసిన భారీ వర్షానికి ఆరబోసిన వరి ధాన్యం కుప్పల కిందికి నీరు వచ్చి తడిచి ముద్దయ్యాయి. ఆరుగాలం కష్టించిన తమ కష్టార్జితం ఒక్క రోజులోనే తుఫాన్ ప్రభావంతో తమ పంట పొలాలు వరి ధాన్యం కుప్పలు కన్నీటి పాలయ్యాయని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి తమను ఆదుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. (వివరాలు లోపలి పేజిల్లో)











### కొనుగోలు కేంద్రాల నిర్వహణలో
## నిర్లక్ష్యంపై కలెక్టర్ ఆగ్రహం



### - వ్యవసాయ అధికారికి షోకాజ్ నోటీసు జారీ

సూర్య రెంజల్

మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యంపై కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రెంజల్ మండలం వీరన్నగుట్ట గ్రామాలలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి గురువారం సందర్శించారు. విధుల పట్ల అలసత్వం వహించడాన్ని తీవ్రంగా పరిగణిస్తూ, రెంజల్ మండల వ్యవసాయ అధికారికి షోకాజ్ నోటీసు (మిగతా 2లో)

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ.....



### - ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంచేయాలి...
### - జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి 2లో

### నియోజకవర్గ ప్రజల సేవకే
## నా జీవితం అంకితం
### - ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు

సూర్య నిజాంసాగర్

జుక్కల్ నియోజకవర్గం ప్రజల సేవకే నా జీవితం అంకితం అని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు అన్నారు. గురువారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ తో పాటు ఇతర ఉన్నతాధికారులతో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఆయన జుక్కల్ నియోజక వర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధితో పాటు, ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వచ్చే అన్ని సంక్షేమ ఫలాలు గడపగడపకు చేరేలా చేయడమే తన జీవిత ఆశయం అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్‌తోపాటు జిల్లా అధికార యంత్రాంగంతో జరిగిన సుధీర్ఘ చర్చల్లో ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు.కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మై లతో పాటు అన్ని శాఖల అధికారులతో జరిగిన సుధీర్ఘ చర్చల్లో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేజుక్కల్ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు, పెండింగ్ పనులు,సమస్యలు, ప్రజల కు అందుతున్న సంక్షేమ ఫలాలు, ప్రజలకు అందుతున్న ప్రభుత్వ పథకాల గురించి చర్చించారు. నియోజకవర్గంలో జరుగుతున్న (మిగతా 2లో)



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

వర్షాల కారణంగా పట్టణంలో పారిశుద్ధ్య పరిస్థితులు ప్రభావితమవుతున్న నేపథ్యంలో మున్సిపాలిటీ పరిధిలో రాజంపేట పారిశుద్ధ్య పనుల గురువారం రోజున పనులు జరుగుతున్న తీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. మురుగు నీటి పారుదల, చెత్త సేకరణ, రోడ్ల శుభ్రత వంటి అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల ఆరోగ్య భద్రత దృష్ట్యా నీటి నిల్వలు లేకుండా చూడాలని, చెత్తను సమయానికి తరలించడంతో పాటు, శానిటేషన్ వర్కర్లు పర్యవేక్షణలో ఉండేలా చూడాలని సూచించారు. "వర్షాకాలంలో వ్యాధుల వ్యాప్తిని నివారించేందుకు పారిశుద్ధ్యం అత్యంత ప్రాధాన్యత కలిగినదని అధికారులు, మున్సిపల్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి పారిశుద్ధ్యం పై ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల తీరును పరిశీలించారు . అనంతరం రాజంపేటలో లబ్దిదారులు నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనుల పురోగతిని పరిశీలించి, మాట్లాడుతూ నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను



వేగవంతం చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని ,త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిబంధనల ప్రకారం నిర్దేశిత విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకునేల లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని, మార్కావుట్ అయిన వివరాలు అధికారులను అడిగి తెలుసుకొని వంద శాతం మార్కావుట్ పనులు పూర్తి చేయాలని, బేస్ మెంట్, రూఫ్ , స్లాబ్ స్థాయిల వారీగా పూర్తి అయిన పనులకు సంబంధించి లబ్ధిదారుల ఖాతాలలో బిల్లులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ప్రభుత్వం ఇసుకను ఉచితంగా అందిస్తుందని, ఈ అవకాశాన్ని వినియోగించుకుని లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ గృహ నిర్మాణాలు పరిశీలిస్తూ లబ్ధిదారులు ఇందిరమ్మ కమిటీ సభ్యులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లబ్దిదారులు ఇంటి నిర్మాణాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, సంబంధిత అధికారులకు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయినప్పటికీ నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారులను ప్రోత్సహించి, త్వరితగతిన ఇంటి నిర్మాణాలు పూర్తిచేయాలని సూచించారు. తదుపరి సారంపల్లి గ్రామంలో ఇందిరమ్మ గృహ లబ్ధిదారుడి ఇంటి నిర్మాణం భూమిపూజలో పాల్గొన్నారు. కమిటీ సభ్యులతో సమావేశమై, ఇండ్ల నిర్మాణం వేగవంతంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. ఇంకా అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసిన పక్షంలో వారికి కూడా శాంక్షన్ మంజూరు చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల్లో ఫైనాన్షియల్ గా ఇబ్బందులు తలెత్తితే ఐకెపి ద్వారా మహిళా సంఘాల ద్వారా బ్యాంక్ రుణాలు ఇప్పించి లబ్ధిదారులకు సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మదన్మోహన్ , పి.డి. హౌసింగ్ శ్రీ జైపాల్ రెడ్డి , మున్సిపల్ కమిషనర్ సి. హెచ్. రాజేందర్ రెడ్డి , డిప్యూటీ తహశీల్దార్, ఆర్.ఐలు, వార్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యంపై కలెక్టర్ ఆగ్రహం

(మొదటి పేజి తరువాయి)

జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిర్దేశిత రైస్ మిల్లులకు కాకుండా వేరే మిల్లుకు తరలించడాన్ని కలెక్టర్ తప్పు పట్టారు. ట్రక్ షీట్లు సకాలంలో తెప్పించుకుని, వెంట వెంటనే ట్యాబ్ ఎంట్రీలు చేయించడంలోనూ జాప్యం చేస్తున్నారని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, పర్యవేక్షణ చేయాల్సిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించని రెంజల్ మండల వ్యవసాయ అధికారికి షోకాజ్ నోటీసు జారీ చేయాలని కలెక్టర్ సంబంధిత జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు. రైతుల ప్రయోజనాలతో ముడిపడిన అంశాలలో విధుల పట్ల నిర్లక్ష్యాన్ని ఎంతమాత్రం ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సకాలంలో వారి ఖాతాలలో బిల్లుల చెల్లింపులు జరిగేలా కృషి చేయాలని కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. కాగా, తుపాను ప్రభావంతో బుధవారం రాత్రి కురిసిన వర్షానికి తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. మాయిశ్చర్ మీటర్ ద్వారా కలెక్టర్ స్వయంగా తేమ శాతం పరిశీలించారు. 17శాతానికి లోబడి తేమ శాతం ఉన్న ధాన్యాన్ని వెంటనే తూకం జరిపించి, మిల్లులకు తరలించాలని సూచించారు. వర్షాల వల్ల ధాన్యం తడవకుండా టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని, ధాన్యాన్ని ఎత్తైన ఖాళీ ప్రదేశాలలో ఆరబెట్టుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. తహసిల్దార్లు, వ్యవసాయ అధికారులు తప్పనిసరిగా క్షేత్రస్తాయిలో కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తూ, నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సంబంధించిన బిల్లు మొత్తాలతో పాటు, బోనస్ ను కూడా ఎప్పటికప్పుడు రైతుల ఖాతాలలో జమ చేస్తున్నామని తెలిపారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ శ్రవణ్ కుమార్, స్థానిక అధికారులు ఉన్నారు.

## నియోజకవర్గ ప్రజల సేవకే నా జీవితం అంకితం

(మొదటి పేజి తరువాయి)

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేయాలని సూచించారు.ముఖ్యంగా ఇల్లు లేని ప్రతీ పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నది తన ఆశయం అని, దానికి అధికారులు అందరూ సహకరించి నిబద్ధతో పనిచేయాలని కోరారు. నియోజకవర్గంలో పూరిగుడిసెలు లేకుండా ప్రతి ఒక్కరు ఇండ్లు నిర్మించుకునేలా చేస్తాను అన్నారు. అభివృద్ధికి నోచుకోకుండా వెనుకబడిన జుక్కల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం తాను అహర్నిశలు కృషి చేస్తున్నాను అన్నారు.నియోజకవర్గంలో విద్యా, వైద్య వ్యవస్థలను మెరుగుపర్చాలని, దానికి అనుగుణంగా భవిష్యత్ ప్రణాళికలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం అందించడంలో రాజీపడబోమని తెలిపారు. వెనుకబడిన జుక్కల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సహకరించాలని ఆయన కోరారు. వెనుకబడిన జుక్కల్ నియోజకవర్గంలో రోడ్డు రవాణా వసతులు సక్రమంగా లేవని రోడ్లు లేని గ్రామాలకు రోడ్లు వేయించేందుకు కృషి చేస్తున్నాను అన్నారు. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి కుంటుపడిందని ప్రస్తుతం జుక్కల్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అభివృద్ధి జరిగేలా తన వంతు కృషి చేస్తున్నాను అన్నారు.నియోజకవర్గ అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సైతం కలిసి సమస్యలను వివరించినట్లు ఆయన తెలిపారు. జుక్కల్ నియోజకవర్గానికి కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాలతో సరిహద్దులు ఉన్నాయన్నారు. జుక్కల్ నియోజకవర్గం త్రివేణి సంగమం లాంటిదని తెలుగు, మరాఠీ, కన్నడ భాషలను ప్రజలు మాట్లాడుతారన్నారు. వెనుకబడిన జుక్కల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తన వంతు ప్రయత్నాలు చేస్తున్నాను అన్నారు.

## అకాల వర్షం..అపార నష్టం

**సూర్య మాక్లూర్**



మాక్లూర్ మండలంలో బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పలు గ్రామాల్లో ఉన్న వరి పంట నేల వాలింది.చేతి కొచ్చిన పంట నేల వలడంతో రైతులు దిగులు చెందుతున్నారు.ఇంకా కొందరు రైతులు కోసిన వరి ధాన్యం తడిసి,వర్షపు నీటిలో కొట్టుకుపోయాయి.రైతుల కాల్లాల్లో వర్షపు నీరు ఉండటంతో రైతు కంట కన్నీళ్లు వస్తున్నాయి.రాష్ట్ర ప్రభుత్వం కనికరించి రైతులను ఆదుకోవాలని తడిసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించి రైతులకు అండగా ఉండాలని కోరుతున్నారు.ప్రభుత్వం పంట నష్టపరిహారాన్ని చెల్లించాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న వర్షాలు..

**- అన్నదాత "వరి" గోస..**

**సూర్య- నవీపేట్**



రైతులు అరుగాలం శ్రమించి కష్టపడి పండించిన పంటలకు రక్షణ కరువైంది. వరి ధాన్యాన్ని అమ్ముకు నేందుకు కొను గోలు కేంద్రాలలో ఆరబెట్టిన రైతన్నలకు బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షం కంటిమీద కునుకు లేకుండా చేసి తీవ్ర నష్టాన్ని కలిగించింది. మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో మొంథా తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షనికి కొనుగోలు కేంద్రాలలో ఆరబోసిన వరి ధాన్యం తడిసి ముద్దయింది. కొన్నిచోట్ల వర్షం నీటి ప్రవాహానికి వడ్లు కొట్టుకుపోయాయి. ఇంకొన్ని చోట్ల వరి పంటలు నీట మునగడంతో తీవ్ర నష్టం వాటిల్లి రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. బుధవారం రాత్రి కురిసిన అకాల వర్షంతో తడిసిన ముద్దయిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతులు, అధికారులను మొరపెట్టుకుంటున్నారు. వరి గోస పడుతున్న అన్నదాతలను ఆదుకోవాలని కోరుకుంటున్నారు.



## నాగిరెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌజ్..

**- పోలీసు సేవలపై విద్యార్థులకు అవగాహన**

**సూర్య, నాగిరెడ్డి పేట్**



పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా గురువారం నాగిరెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ లో స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్, ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... విద్యార్థిని విద్యార్థులకు పోలీస్ స్టేషన్ పనితీరును, స్టేషన్లో నిర్వహించే విధులు, పౌరులు పొందాల్సిన సేవలు, డయల్ 100, షీ టీం, సైబర్ క్రైమ్, ఆయుధాల పనితీరు, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల జరిగే నష్టాల గురించి వివరించారు. 24 గంటలు ప్రజలకు అందుబాటులో పోలీస్ డిపార్ట్మెంట్ ఉంటుందని నేరాల నివారణ, ప్రజల రక్షణలో పోలీసుల పాత్ర పై అవగాహన కల్పించారు.పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని, చట్టాన్ని గౌరవిస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, సైబర్ నేరాల వలలో పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు.చదువు ఒక్కటే విద్యార్థుల జీవితాలను మారుస్తుందని విద్యార్థిని,విద్యార్థులు ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు గొప్ప పేరు తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై భార్గవ్ గౌడ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గంధం సాయిలు ఆత్మహత్యకు కారణాలేంటి ?

**- ఎస్సై, ఎస్పీలకు సూసైడ్ నోట్ ?**

**సూర్య- నవీపేట్**



పోలీస్ స్టేషన్ పరిధిలోని లింగాపూర్ వాగులో అదే గ్రామానికి చెందిన గంధం సాయిలు(37) ఆత్మహత్య చేసుకున్న సంఘటనలో అతను ఎస్ఐ, ఎస్పీలకు సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్యకు పాల్పడినట్లు విశ్వసనీయ సమాచారం. భార్యతో తగాదాల అనంతరం మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై తిరుపతి కేసు నమోదు చేసుకున్నారు. కానీ స్థానికులు అతని ఆత్మహత్యకు ముందు ఇంట్లో ఎస్సై, ఎస్పీ లకు సూసైడ్ నోట్ రాసినట్లు తన చావుకు కారణమైన వ్యక్తులకు తప్పకుండా శిక్ష పడాలని అందులో పూర్తి వివరాలు ఉన్నట్లు అనుకుంటున్నారు. కానీ పోలీసులు సూసైడ్ నోట్ బయట పెట్టకపోవడం వెనుక కారణాలేమై ఉండవచ్చని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. చాలా ఆత్మహత్య కేసులలో పోలీసులు సరైన విచారణ జరపకుండానే కేసులను ముగించేస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## అత్యాచారం కేసులో నిందితుడి అరెస్ట్, రిమాండ్

**- జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర వెల్లడి**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి:**



మహిళను అత్యాచారం చేసిన ఘటనలో నిందితుడిని పోలీసులు అరెస్ట్? చేశారు. ఈ ఘటనకు సంబంధించి ఎస్పీ కార్యాలయం లో గురువారం ఎస్పీ రాజేష్ చంద్ర మీడియా కు వివరాలను వెల్లడించారు. పాల్వంచ మండలం ఫరీద్?పేట గ్రామానికి చెందిన ఓ మహిళ ఈనెల 26న అత్యాచారానికి గురైన విషయం తెలిసిందే. అదే గ్రామ శివారులో ఉన్న రైస్?మిల్లులో పనిచేసే బీహార్ కార్మికుడు మహిళపై అత్యాచారానికి ఒడిగట్టాడు. అనంతరం అక్కడినుంచి పారిపోయాడు.అత్యాచారానికి గురైన మహిళను స్థానికులు గుర్తించి ఆమెను చికిత్స నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై విచారణ చేపట్టిన పోలీసులు నిందితున్ని పట్టుకోవడం కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సదరు నిందితుడిని గురువారం మహారాష్ట్రలోని గొండ్యా జిల్లాలో పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే నిందితుడు పనిచేసిన రైస్?మిల్లు యజమానిపై చర్యలు తీసుకోవాలని ఘటన జరిగిన రోజు బాధితురాలి తరపున పలువురు ధర్నాకు దిగారు.

# తడిసి ముద్దయిన రైతన్న కష్టం

## - రైతు రాజు అయ్యేది ఎన్నడు

**సూర్య వేల్పూర్**



అనుకున్నదే జరిగింది రైతు ఒకటి అనుకుంటే దైవం ఒకటి తలచింది. వరుణ దేవుడు చేసిన బీభత్సానికి భారీ వర్షాలకు రైతన్న ఆశలు చెల్లచెదురయ్యాయి. మొక్కజొన్న పంట భారీ వర్షాల కారణంగా పూర్తిగా తడిసి ముద్దయి విక్రయాలు చేయడానికి దళారులను ఆశ్రయించి పూర్తిగా నష్టపోయాడు. ప్రభుత్వం సరైన సమయంలో స్పందించకపోవడంతో తీవ్ర నిరాశకులోనై మద్దతు ధర లేకుండానే విక్రయాలు చేసుకొని నష్టపోయాడు. అయితే రైతన్న ఆరు కాలం శ్రమించి వరి పంట చేతికి వస్తుందన్న తరుణంలో వరుణదేవుడు తన ప్రభావాన్ని చూపడంతో వరి పంట కాస్త నేలకొరిగిపోయింది. పంట నూరుపిడి చేసిన



రైతు పంటను ఆరబెట్టడానికి రోడ్లపై పోసి ఆరబెట్టే ప్రయత్నంలో కురిసిన భారీ వర్షాలకు పంట కాస్త నీటి పాలయ్యింది. కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి తేమశాతాన్ని తక్కువ స్థాయిలో ఉన్న పంటను కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో రైతులు కూడా దానికి సన్నద్ధమవుతున్న వేళ ఈ వాతావరణంలో కలిగిన మార్పులు రైతన్నకు గుదిబండగా మారాయి. కానీ కొనుగోలు కేంద్రాలలో రైతులకు తెచ్చిన పంటను తడవకుండా ఎలాంటి ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేయకపోవడంతో కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యం పూర్తిగా తడిసిపోయింది అమీనాపూర్ పడగల్ కోమనుపల్లి కుకునూరు పచ్చలనాడు కూడా తదితర గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిన ప్రభుత్వం చిత్తశుద్ధి లేకుండా రైతుకు పంట నష్టం జరగకుండా ఏర్పాటు చేసినట్లయితే ఈ దుస్థితి వచ్చేది కాదని అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం కొనుగోలు కేంద్రాలలో పచ్చిగా ఉన్న పంటను కూడా కొనుగోలు చేయాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. భూమిపైనే ఆధారపడి ఎన్నో కుటుంబాలు పంటలను పండించుకొని వచ్చిన దానితో సంతృప్తి పడుతున్న వేళ ఈ రాకాసి జల్లులు రైతు గుండెల్లో బయోత్పాతాన్ని సృష్టిస్తున్నాయి. అంటారు ఆరబెట్టినానంతరం అనుకోకుండానే వర్షం కొరియడంతో వాటిపై టార్పాలిన్ పత్రాలు కప్పడానికి కూడా రైతుకు సమయం ఇవ్వకపోవడంతో లబోదిబోమంటూ చూస్తూ ఉండిపోయారు. ప్రభుత్వం రైతులకు సబ్సిడీల ద్వారా టార్పాలిన్ సరఫరా చేసినట్లయితే ధాన్యాన్ని ఆరబెట్టుకోవడానికి అవకాశం ఉండేది .ఒకపక్క వరుణదేవుడు మరోపక్క ప్రభుత్వం రైతుపై చిన్న చూపు చూడడంతో చేసేదేమీ లేక దిక్కుతోచనిస్థితిలో రైతులు మిన్నుంటిపోయారు.

## ప్రైవేట్ బస్సులను తనిఖీ చేసిన అధికారులు

**సూర్య బోధన్**




బోధన్ పట్టణంలో ఆర్టీఏ అధికారులు తనిఖీలు చేపట్టారు. నిబంధనలు పాటించిన ఓ స్కూల్ బస్సుపై కేసు నమోదు చేశారు. నిబంధనలను పాటించని ట్రావెల్స్, స్కూల్ బస్సులపై ఆర్టీఏ అధికారులు కొరడా రలిపి స్తున్నారు.


కర్నూలు జిల్లాలో బస్సు దగ్ధమైన ఘటన నేపథ్యంలో అధికా రులు తనిఖీలు చేస్తున్నారు. దీంట్లో భాగంగా బోధన్ పట్టణంలో ఎంవీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో దాడులు చేశారు.

**నిబంధనలు పాటించకపోతే..**

నిబంధనలు పాటించని ఓ స్కూల్ బస్సుపై (బోధన్ టౌన్) కేసు నమోదు చేసినట్లు ఎంవీఐ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ట్రావెల్స్, స్కూల్ బస్సులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాల్సి ఉంటుందన్నారు. లేకపోతే తనిఖీల్లో భాగంగా జరిమానాలు విధిస్తామని, కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆయనతో పాటు టౌన్ సీఐ వెంకట నారాయణ తనిఖీల్లో పాల్గొన్నారు.

## బీరప్ప మందిరానికి స్థలం కేటాయించాలని తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించిన కురుమ కులస్తులు

**సూర్య,బీర్కూర్**



బీరప్ప మందిర నిర్మాణానికి స్థలం కేటాయించాలని గొర్రెలు, మేకల సహకార సంఘం నాయకులు తహసిల్దార్ భుజంగరావు కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఊరికి దూరంగా బీరప్ప మందిరం ఉన్నదని, పండుగ నిర్వహించుకోవడానికి పిల్లలు, పెద్దలు, వృద్ధులు కాలినడకన వెళ్ళవలసి వస్తుందని సరియైన రహదారి కూడా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మా కులస్తులకు మందిర నిర్మాణం గ్రామపంచాయతీ పరిధిలో గ్రామానికి దగ్గరగా ఉండేటట్టు స్థలం కేటాయించాలని వారు తహసిల్దారును వేడుకున్నారు. ఆయన స్పందించి త్వరలోనే గ్రామ కార్యదర్శికి సమస్యను వివరించి పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో సంఘ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు బీరుగొండ, బాన్సువాడ గంగాధర్, పీరుగొండ, భూమయ్య, మేత్రి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధికి అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలి

### - జిల్లా కలెక్టర్


**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



అన్ని విభాగాల అధికారులు జిల్లా అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించి అధికారుల సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్ అన్నారు. గురువారం రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్ లో గురువారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ , జుక్కల్ శాసన సభ్యులు లక్ష్మి కాంతారావు సమక్షంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులతో అభివృద్ధి పనుల పై చర్చించారు. ఇందులో సంబంధిత అటవీ శాఖ, విద్యా, వైద్యం, drdo, dcho,ఆర్ అండ్ బి, eepr, వివిధ శాఖల ప్రగతి, అభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాల అమలు, వంటి అంశాలపై చర్చించారు. జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా కొనసాగడానికి అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ , శాసన సభ్యులు తెలిపారు.ఇందులో సబ్ కలెక్టర్ కిరణ్మయి, DFO నిఖిత సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా బిసి మహిళా అధ్యక్షురాలిగా బాజ లలిత నియామకం

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షురాలిగా బాజ లలితని నియామకం చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సాప శివరాములు, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు నియామక పత్రం అందచేశారు.బిసి సంక్షేమ సంఘం మహిళా విభాగాన్ని క్షేత్ర స్థాయిలో బలోపేతమే లక్ష్యంగా మహిళా విభాగాన్ని పటిష్టం చేస్తామని ఈ సందర్భ ంగా తెలిపారు.బీసీ బిల్లులో మిహిళలకు ప్రత్యేక కోటా కేటాయించాలని కోరారు.

## ఓపెన్ హౌస్ అవగాహన సదస్సు

**సూర్య బీబీపేట్**



బీబీపేట్ మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతి భ పూలే గురుకుల పాఠశాల ల విద్యార్థులను గురువారం నాడు బీబీపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓపెన్ హౌస్ కార్యక్రమం గురించి. స్థానిక ఎస్ ఐ ప్రభాకర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి పౌరుడు ఒక్క పోలీసు అధికారి అని పోలీసు విలువలు ప్రధాన్యత బాధ్యతల గురించి విద్యార్థులకుకు తెలపడం జరిగింది. అంతేకాకుండా పోలీస్ స్టేషన్లో ఉండే ఆయుధాల గురించి ,బాధ్యతల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఏ ఎస్ ఐ , పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

**సూర్య- బిక్కనూర్**



మహిళా సమైక్య సంఘ సభ్యులు గ్రామాలలో నిరక్షరాశులయిన వారిని గుర్తించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని ఐకెపి ఎపిఎం సాయిలు మహిళా సమైక్య సభ్యులకు సూచించారు. వయోజన విద్యా కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని స్థానిక ఐకెపి కార్యాలయంలో మహిళా సమైక్య సంఘ సభ్యులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. 100% అక్షరాస్యత సాధించేలా మహిళా సమాఖ్య సభ్యులు వివరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు రాజమణి, కార్యదర్శి లక్ష్మి, కోశాధికారి సునీత, డిఎంజి సంగమేశ్వర్, సీసీలు వెంకటేశం, బాలచంద్రం, ప్రమోద్ రెడ్డి, సీఆర్పీలు దుర్గ, సంగీత, ఆయా గ్రామాల మహిళా సమైక్య సభ్యులు పాల్గొన్నారు

## అయ్యప్ప ఆలయంలో మాలాదారులకు నిత్య అన్నదానం

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర శివారులోని హర హర పుత్ర శ్రీ అయ్యప్ప ఆలయం లో నవంబర్ 16వ తేదీ నుండి అయ్యప్ప మాల ధరించిన భక్తులకు అన్న ప్రసాదాన్ని అందజేయడం జరుగుతుందని, అయ్యప్ప ఆలయ సేవా సమితి అధ్యక్షుడు వెంకట సుబ్బారావు చెప్పారు. గురువారం స్థానిక అయ్యప్ప ఆలయ ఆవరణలో ఆలయ కమిటీ సభ్యులు సమావేశాన్ని నిర్వహించారు. అయ్యప్ప మాలదారులకు ఆలయ ప్రాంగణంలో అన్ని వసతులు కల్పించినట్లు, ఇతర ప్రాంతాల నుండి వచ్చే అయ్యప్ప మాలదారుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆయన వివరించారు. అయ్యప్ప సేవా సమితికి భక్తులు పెద్ద ఎత్తున విరాళాలు అందజేసి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, బోండ్ల శేఖర్, తాటిపాముల లింబాద్రి, మద్ది సూర్యకాంత్ రెడ్డి, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## భవిత కేంద్రంలో ఫిజియోథెరపీ చికిత్సలు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక భవిత కేంద్రంలో ఫిజియోథెరపిస్ట్ నవీన్ సాయి వివిధ గ్రామాలకు చెందిన తొమ్మిది మంది విద్యార్థులకు గురువారం ఫిజియోథెరపీ చికిత్సలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిజియోథెరపీ చేయడం వల్ల మానసిక ఉపశమనం కలుగుతుందని, ప్రతి మంగళవారం గురువారం ఫిజియోథెరపీ చికిత్సలు చేయడం జరుగుతుందని, ఫిజియోథెరపీ చికిత్సలను సద్వినియోగం చేసు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా వనరుల అధికారి రాజ గంగారెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ నరసింహారెడ్డి, ఐఆర్పి మహేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, తల్లిదండ్రులు రుక్మిణి,బిక్షపతి,భవాని పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో మహిళ ఆత్మహత్య

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని జంగంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని లక్ష్మి నగర్ తండాకు చెందిన లంబాడి శోభ (57) అనే మహిళ గురువారం తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో దూలానికి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కాగా శోభ గత కొంతకాలంగా మతిస్థిమితం సరిగా లేదని కుటుంబ సభ్యులు తెలిపారు. భర్త నారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు

## భారీ వర్షాలతో నిలిచిన రాకపోకలు

**సూర్య వేల్పూర్**



బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు గాను అంక్సాపూర్ పోచంపల్లి గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. పోచంపల్లి ముత్యాలమ్మ దేవస్థానం వద్ద ఉన్న వంతెన పై నుండి నీరు ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. పోలీస్ శాఖ వారు వెంటనే స్పందించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రాకపోకలను నిలిపివేశారు. అంక్సాపూర్ మీదుగా పోచంపల్లి వెళ్లేవారు పడిగెల గ్రామం నుండి వెళ్లాలని సూచించారు.

# సంచారుల జాతుల అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలి

## - ఏఐడీఎన్టీ సంక్షేమ బోర్డు మాజీ చైర్మన్ శ్రీ బికు రాంజీ ఇదాతే

**సూర్య రెంజల్**

విముక్త, సంచార జాతుల ప్రజలు స్వాతంత్ర పోరాటంలో ఆంగ్లేయులతో పోరాడిన యోధులని అలాగే భారత దేశ సాంస్కృతిక వారదులని అఖిలభారత డి నోటిఫైడ్ ట్రైబ్ డెవలప్మెంట్ బోర్డ్ మాజీ చైర్మన్, పద్మశ్రీ అవార్డు గ్రహీత బికు రాంజీ ఇదాతే అన్నారు. రెంజల్ మండలంలోని కందకుర్తి త్రివేణి సంగమం గోదావరి వద్ద అహల్యాబాయ్ హెూల్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి గంగా హారతి నిర్వహించి డా కేశవ బలిరామ్ హెగ్డే వార్ స్మృతి భవనాన్ని, ఆలయాలను సందర్శించారు. అనంతరం విముక్త సంచార జాతుల అభివృద్ధి మండలి, సామాజిక సమరసత వేదిక సంయుక్తంగా నిర్వహించిన సభలో పద్మశ్రీ అవార్డు పొందిన సందర్భంగా ఆయనను శాలువలతో సంచర జాతి కులాలు సత్కరించారు. ఈ సందర్భంగా పెద్దమ్మల వారు, దాసరులు, చిందుల, కైకడి, సిక్లీగర్, రెడ్డిక, వీరబద్రియ, మొండిబండ, బుడగ జంగం, ఓడ్ తదితర సంచార కులాల ప్రజలు తమ కులస్తులు ఎదుర్కొంటున్న ఆర్థిక, సామాజిక పరిస్థితులను




ఆయన దృష్టికి తీసుకెళ్లారు.తాను కూడా సంచార జాతుల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎదుర్కొన్న వ్యక్తినేనని సంఘర్షణ పోరాటాలతోనే తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చని అన్నారు. చదువుతో తమ సమస్యలను పరిష్కరించుకోవడమే కాక గౌరవాన్ని పొందవచ్చని అన్నారు. కందకుర్తి లాంటి పుణ్యభూమి దర్శనాన్ని చేసుకోవడంతో తన అంతిమ కోరిక పూర్తయినట్లు అయిందని అన్నారు. ఎగ్డేవార్, రామచంద్రుని పాదుక, త్రివేణి సంగమం లాంటి ప్రదేశంలో గంగా హారతి నిర్వహించడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని అన్నారు. విముక్త, సంచార జాతులన్నీ ఏకమై తమ సమస్యలను పరిష్కరించుకోవాలని దానికి విముక్త, సంచార జాతుల అభివృద్ధి మండలి సహకరిస్తుందని అన్నారు. సంచారుల అభివృద్ధికి తాను మహారాష్ట్రలో చేసిన పలు కార్యక్రమాలను వివరించారు. సంచార కులాలు తమ సాంస్కృతిక వారసత్వాన్ని, కులవృత్తులను ఆధునిక పద్ధతిలో కొనసాగించాలని సూచించారు. అనంతరం సామాజిక సమరసత వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పల ప్రసాద్ జి రచించిన సంచార జాతి కులాల సాంస్కృతి విలువల ప్రదాతలు. కళాసౌరబాల సంచార జాతులు అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐడీఎన్ టి జాతీయ ప్రధాన కార్యదర్శి అనిల్ పహడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి చిరంజీవి, సామాజిక సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు శీను నాయక్, మరియు ఏఐడిఎన్ టి జిల్లా అధ్యక్షులు జాదవ్ శరత్, నర్సింలు, రమేష్ మరియు ఆయా సంచార జాతి కులాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

**సూర్య- నవీపేట్**



తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే వెంటనే కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యం లో తాహసిల్దార్ వెంకటరమణ కు వినతిపత్రం అందజేశారు. బుధ వారం రాత్రి కురిసిన అకాల వర్షానికి తడిసిన వరి ధాన్యాన్ని వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలని, టార్పిన్ కవర్లను అందజేయడం లో ప్రభుత్వం విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు. తూకం పేరుతో రైస్ మిల్లర్ల దోపిడిని అరికట్టాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ప్రజాసంఘాల మద్దతు ఇవ్వడం జరిగిందని తెలిపారు. రైతు సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ప్రజాసంఘాల మద్దతుతో పెద్ద ఎత్తున ఆందోళ‌న కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐకె ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దేవేందర్ సింగ్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నాయక్ వాడి శ్రీనివాస్, సిఐటియు మండల అధ్యక్షులు మేకల అంజనే యులు, కెవిపిఎస్ మండల కన్వీనర్ గౌతమ్, సిపిఎం పార్టీ మండల నాయ కులు షేక్ మహబూబ్ త పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల్లో షబ్బీర్ అలీ బిజీ బిజీ

**సూర్య కామారెడ్డి టౌన్**




గురువారం రోజున హైదరాబాదు లోని జూబ్లీహిల్స్ ఎన్నికల్లో షబ్బీర్ అలీ గారు జూపల్లి కృష్ణారావు కామారెడ్డి ముఖ్య నాయకులతో మంత్రులతో సహా కలిసి నవీన్ యాదవ్ గెలిపించాలని ఎన్నికల ప్రచారానికి చురుకుగా పాల్గొని ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది భవిష్యత్తులో కాంగ్రెస్ పేదలకు ఆదుకునే పార్టీ అని అందరికీ అన్నం పెట్టే పార్టీని కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని మీరంతా చెయ్యి గుర్తుకు వేసి భారీ మెజార్టీతో నవీన్ యాదవ్ గెలిపించాలని ఈ సందర్భంగా తెలియజేస్తూ కార్యకర్తల సమక్షంలో నవీన్ యాదవ్ గారు జూపల్లి కృష్ణారావు గారు మహిళా నాయకులు అందరి సమక్షంలో పాటల సిడి ని ఆవిష్కరించారు.

# ప్రతి మండలంలో విత్తనశుద్ధి కర్మాగారాన్ని ఏర్పాటు చేయాలి

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండలంలో విత్తన శుద్ధి కర్మాగారాన్ని ఏర్పాటు చేయాలని, మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామాభివృద్ధి కమిటీ మాజీ అధ్యక్షుడు తక్కల్ల నర్సారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఆగస్టు నెలలో కురిసిన భారీ వర్షాలకు మండలంలో రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారని, స్వయంగా ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటించి 45 రోజులు గడుస్తున్న ఇప్పటివరకు నష్టపరిహారాన్ని అందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఎకరానికి 20 వేల రూపాయల చొప్పున నష్టపరిహారాన్ని చెల్లించాలని, అలాగే ప్రతి సొసైటీ పరిధిలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి తగిన గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు కిలోకు 100 రూపాయల చొప్పున వసూలు చేస్తున్న ప్రభుత్వం కొనుగోలు చేసేటప్పుడు మాత్రం 20 రూపాయల కిలో చొప్పున మాత్రమే కొనుగోలు చేస్తున్నారని, దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు లేక దళారులకు అమ్మి రైతులు నష్టపోతున్నారని, అలాగే పత్తి రైతులు కూడా మండలంలో పెద్ద ఎత్తున పంటలు వేశారని, సి సి ఐ కేంద్రాన్ని ఏర్పాటు చేసి పత్తి కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ధాన్యం కొనుగోలు చేసి రైతులను ఆదుకోండి

## - బిఆర్ఎస్ నాయకులు రమేష్

**సూర్య- నవీపేట్**



రాష్ట్ర ప్రభుత్వం తడిసిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని టిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ అల్లం రమేష్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం పత్రిక సమావేశం నిర్వహించిన ఆయన మాట్లాడుతూ. మొంథా తుఫాను ప్రభావంతో గత మూడు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో చేతికొచ్చిన వరి పంటలు, ఆరబెట్టిన వరి ధాన్యం నీట మునిగాయి. అకాల వర్షాలు రైతులను నట్టేట ముంచడంతో తీవ్ర ఆందోళన చెందుతున్నారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ప్రభుత్వ అధికారులు రైతులకు అండగా ఉండి ఆదుకోవాలని సూచించారు. నష్టపోయిన పంటలకు 25 వేల చొప్పున పరిహారం అందించాలన్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# పోలీస్ అమరవీరుల వారోత్సవాలు

**సూర్య నిజాంసాగర్**



నిజాంసాగర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో పోలీస్ అమరవీరుల వారోత్సవాలను గురువారం జరుపుకున్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా పోలీస్ స్టేషన్లో ఎస్సై శివకుమార్ నిజాంసాగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పోలీసుల విధులు, చట్టాలు, పోలీస్ స్టేషన్ యొక్క నిర్వహణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తో పాటు పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన మండల పరిషత్ అధికారిని శ్రీనిధి

**సూర్య,బీర్కూర్**



బీర్కూరు మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్నటు వంటి ఇందిరమ్మ ఇండ్లను మండల పంచాయతీ అధికారి శ్రీనిధి పరిశీ లించారు. గ్రామంలో ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయి మరియు ఇప్పటివరకు నిర్మాణం పూర్తయిన ఇండ్ల సమాచారాన్ని పంచాయతీ కార్యదర్శి కి అడిగి తెలుసుకున్నారు. ఇల్లు మంజూరైనటువంటి లబ్ధిదారులందరూ త్వరగా ఇంటి నిర్మాణం మొదలు పెట్టకపోతే రద్దు అవుతాయని ఆమె తెలిపారు. ఆమె వెంట ఎంపీఓ మెహ బూబ్, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు భారత్, సాయిలు, పిరయ్య, అంజయ్య,మోహన్ తదితరులు ఉన్నారు.

# డీజీపీని కలిసిన ప్రముఖ పారిశ్రామికవేత్త కుమారుని వివాహానికి హాజరుకావాలని పెళ్లి పత్రిక అందజేత

**సూర్యకామారెడ్డి జిల్లా ప్రతినిధి**



డిజిపి శివధర్ రెడ్డిని శుక్రవారం ప్రముఖ పారిశ్రామికవేత్త కామారెడ్డి జిల్లా జనగామ గ్రామానికి చెందిన తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి కలిశారు. తన కుమారుని వివా తనహంకు హాజరుకావాలని పెళ్లి పత్రికను అందజేసి డిజిపి ని ఆహ్వాని ంచారు.

# గ్రామాలలో కుల వివక్ష లేకుండా చూడాలి

**సూర్య- బిక్కనూర్**



గ్రామాలలో కుల వివక్ష లేకుండా ప్రతి ఒక్కరూ ఐక్యమత్యంతో మెలగాలని, ఎస్సై ఆంజనేయులు చెప్పారు. గురువారం మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలో సివిల్ రైట్స్ డేను పురస్కరించుకొని గ్రామస్తులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో చిన్న చిన్న తగాదాలు ఉంటే గ్రామంలోని పరిష్కరించుకోవాలని, గ్రామస్తులు అందరూ ఐక్యమత్యంతో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాలయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, గ్రామ పాలనా అధికారి అశోక్, మాజీ ఎంపీటీసీలు సత్తూరి రాజలింగం, కోదూరి సాయ గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# 2కె యూనిట్ రన్ విజయవంతం చేయండి

**సూర్య- నవీపేట్**




సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి, ఏక్తా దివస్ సందర్భంగా శుక్రవారం ఉదయం 8 గంటలకు స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గల శివాజీ చౌక్ నుండి అభంగపట్నం శివాజీ చౌక్ వరకు 2కె యూనిట్ రన్ నిర్వహించడం జరుగుతుందని ఎస్సై తిరుపతి గురువారం తెలిపారు. ఈ కార్యక్ర మంలో మండల ప్రజలు, యువకులు పెద్ద ఎత్తున భాగస్వామ్యమై జయప్రదం చేయాలని ఆయన కోరినారు.

# నేడు నాగిరెడ్డి పేటలో 'రన్ ఫర్ యూనిటీ'

## - విజయవంతం చేయాలని ఎస్సై భార్గవ్ గౌడ్ పిలుపు

**సూర్య, నాగిరెడ్డి పేట్,**



నాగిరెడ్డిపేట్ పోలీసుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శుక్రవారం 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా 'రాష్ట్రీయ ఏక్తా దివాస్'ను పురస్కరించుకొని ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.కావున ప్రజలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు శుక్రవారం ఉదయం 8 గంటలకు మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద కు చేరుకోవాలని సూచించారు. అక్కడ ఈ కార్యక్రమం ప్రారంభమై మాల్ తుమ్మెద గేటు వరకు 2 కిలోమీటర్లు నిర్వహించనున్నట్లు పేర్కొన్నా రు. దేశ ఐక్యత, సమగ్రత, సోదరభావాన్ని ప్రతిబింబించే ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రజలందరూ యువత, విద్యార్థులు, ప్రభుత్వ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని ఎస్సై భార్గవ్ గౌడ్ పిలుపునిచ్చారు.

# పత్తి తేమశాతం 12 శాతానికి మించి ఉండరాదు

**- జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారిణి, రమ్య**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలోని మద్నూర్ మార్కెట్ కమిటీ ఆధీనంలో 7 జిన్నింగ్ మిల్లులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సీసీఐ కొనుగోలు కేంద్రాలుగా నోటిఫికేషన్ చేసి ఉన్నారు. కానీ స్లాట్ బుకింగ్ ద్వారా CCI వారి L1 ప్రకారం ఒక మిల్లు కెపాసిటీ వరకు ఆ మిల్లు మాత్రమే కనబడుతుంది. రైతులు పత్తిని అక్కడికి తీసుకుని వెళ్ళాలని మార్కెటింగ్ శాఖ అధికారిని రమ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ CCI ద్వారా పత్తిని అమ్మకమునకు తీసుకొని వచ్చే రైతు సహోదరులకు తెలియజేయునది ఏమనగా, పత్తి యొక్క తేమ 8% నుంచి 12 % నకు మించి ఉండరాదు. పత్తి యొక్క పింజ రకాన్ని బట్టి 50రూ. తేమ శాతాన్ని బట్టి 81బి82 రూ. రేటు తగ్గుతుంది. కావున ఇది రైతులు గమనించగలరు. కావున పత్తి అమ్ముకోవడానికి వచ్చే రైతులు పత్తిని తమ కల్లాల వద్దనే ఆరబెట్టుకుని తీసుకొని రావాల్సిందిగా విన్నపము. సీసీఐ కేంద్రానికి అధిక తేమశాతంతో పత్తిని తీసుకొని వచ్చి రైతులు ఇబ్బంది పడవద్దని కోరుచున్నాము. అకాల వర్షాల కారణంగా ముందుగానే ప్రారంభిం చవలసిన CCI కొనుగోలు కేంద్రాలను ఈనెల31 శుక్రవారం రోజున ఈనెలప్రారంభి ంచబడుతుందని తెలుపుచున్నాము. రైతులు తాము పండించిన పత్తి పంటను సీసీఐ కేంద్రానికి అమ్మకానికి తీసుకువచ్చే రైతులు /కౌలు రైతులు ముందుగా వ్యవసాయ అధికారులను సంప్రదించి కిసాన్ యాప్ లో వ్యవసాయ అధికారుల ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న అనంతరం రైతులు కిసాన్ కపాస్ యాప్ ద్వారా రైతులు ముందుగానే స్లాట్



బుకింగ్ చేసుకొని , ఈ కిసాన్ కపాస్ యాప్ నందు ముందుగానే పట్టా పాస్ బుక్ , ఆధార్ కార్డు , బ్యాంకు పాస్బుక్ జిరాక్స్ ను జత చేయవలసి ఉంటుంది . ఒకవేళ స్లాట్ బుకింగ్ చేసుకున్న తేదీ రోజున అనివార్య కారణాల చేత పత్తిని అమ్ముకోవడానికి రాని ఎడల తిరిగి అదే రోజు స్లాట్ బుకింగ్ క్యాన్సల్ చేసుకోవలసి ఉంటుంది. ఈ సౌకర్యం రైతు సహోదరులకు మూడు పర్యాయాలు ఉంటుంది. కానీ మూడు పర్యాయాలు ముగిసిన అనంతరం రైతుల స్లాట్ బుకింగ్ నిలిపివేయబడుతుంది. తిరిగి చేసుకోవాలంటే సంబంధిత వ్యవసాయ అధికారులను సంప్రదించిన పిదపనే కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారికి అమ్ముకునే వెసులుబాటు ఉంటుందని ఆమె తెలిపారు.

## షబ్బీర్ అలీ గారికి మంత్రి పదవి ఇవ్వాలి

**- కామారెడ్డి జిల్లా అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకరించాలి**

**- టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ కి మంత్రి పదవిని ఇచ్చి కామారెడ్డి జిల్లా అభివృద్ధికి సహకరించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని కామారెడ్డి అభివృద్ధి కోసం పాటుపడ్డ వ్యక్తి షబ్బీర్ అలీ గారు అని 15 సంవత్సరాల నుండి కామారెడ్డి అభివృద్ధికి లేక ప్రజలు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారని కనీసం విద్యార్థుల కోసం ఉన్నత విద్యాసంస్థలు లేనటువంటి జిల్లాగా కామారెడ్డి నిలిచిపోయిందని,అభివృద్ధి పనులకు నిధులు లేక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని ఈ సమస్యలకు పరిష్కారం జరగాలంటే షబ్బీర్ అలీ గారికి మంత్రి పదవి ఇవ్వడం ద్వారానే కామారెడ్డి అభివృద్ధి సాధ్యమవుతుందని ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ కేంద్ర అధిష్టానం గుర్తించాలని,మంత్రి పదవి వచ్చే విధంగా ముఖ్యమంత్రి కృషి చేయాలని అన్నారు.

## కుట్టు మిషన్స్ సర్టిఫికెట్స్ పంపిణీ

**సూర్య ఎల్లారెడ్డి**




ఎల్లారెడ్డి మండలం లోని వెల్లుట్ల గ్రామంలోని గురువారం మహిళ సాధికారత పెంపొందే విధానంలో ప్రతి మహిళ ముందుండాలి అని వెల్లుట్ల పంచాయతీ కార్యదర్శి వెంకటపతి రాజు అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జలజీవన్ మహిళ సాధికారత సంస్థ వారు గ్రామంలోని మహిళలకు ఒక నెల రోజులు కుట్టు మిషన్ నేర్పడనికి ఒక్క ట్రైనర్ పెట్టి ఉచిత కుట్టుమిషన్ నేర్పించారు.ఇది చాలా శుభ సూచకమని అన్నారు కుట్టు మిషన్ ఉచితంగా నేర్పించడం వలన నేర్చుకొని బట్టలు కుట్టుకుంటా చేదోడువాదోడుగా కుటుంబం కు కొంచం అండగా నిలువ వచ్చును అని చెప్పారు జలజీవన్ మహిళసాధికారత సంస్థ డిస్టిక్ కో ఆర్డినేటర్ అంజమ్మ మాట్లాడుతూ నెల రోజులు ఉచిత కుట్టుమిషిన్ నేర్పించి అనంతరం వారికి సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్నారని సర్టిఫికెట్ చాలా విలువైనది గుర్తింపుగా 25 మందికి సర్టిఫికెట్ ఇచ్చామని తెలిపారు వెల్లుట్ల గ్రామంలో ట్రైనర్ వరలక్ష్మి గారితో కుట్టుమిషన్ నేర్పించినట్లు ఇంకా ముందు ముందు చాలా మంది మహిళలకు ఉచిత కుట్టుమిషిన్ నేర్పి సర్టిఫికెట్లు ఇస్తాము కావున మహిళలు ఇంకా నేర్చుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటపతి రాజ్,జలజీవన్ డిస్టిక్ కో ఆర్డినేటర్ అంజమ్మ, కారోబర్ కృష్ణమూర్తి, ట్రైనర్ వరలక్ష్మి, నేర్చుకున్న సభ్యులు పోచవ్వ,హారిక ,బబ్బి,మహేశ్వరీ అఖిల తదితర మహిళలు పాల్గొన్నారు

## తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన కలెక్టర్

**- తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయండి**

**- కలెక్టర్ కు మొరపెట్టుకున్న రైతులు**

**సూర్య- నవీపేట్**



మొంథా తుఫాను ప్రభావంతో కురిసిన భారీ వర్షానికి తడిసిపోయిన వరి ధాన్యాన్ని గురువారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. మండల కేంద్రంతో పాటు అభంగపట్నం గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి తడిసి ముద్దయిన వరి ధాన్యాన్ని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి స్థానిక అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. అనంతరం తాహాసిల్దార్ వెంకటరమణ, ఏపీఎం మహేష్ కుమార్ తో మాట్లాడుతూ. తూకం వేసి నిలువ ఉన్న దాన్యం బస్తాలతో పాటు కొనుగోలు కేంద్రాలలో ఆరబోసిన వరి ధాన్యం రాశుల వివరాల గురించి అధికారులను ఆరా తీయగా తూకం వేసిన వరి ధాన్యం బస్తాలను ఎప్పటికప్పుడు రైస్ మిల్ కు తరలిస్తున్నామని తెలిపారు. వరి నాట్లు వేసిన, పంట నూర్పిడి చేసి, వరి ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో ఆరబెట్టి విక్రయించే వరకు రైతులు నానా అవస్థలు పడి అలసిపోయారని ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల మొర ఆలకించి 20 శాతం తేమతో తడిసిన ధాన్యాన్ని రెండు కిలోల తరుగు తీసుకొని కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి కి రైతులు మొరపెట్టుకున్నారు. పలు గ్రామాల్లో వరి ధాన్యం తడిసి నీటిలో కొట్టుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన ఆయన రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా చూస్తానని చెప్పారు. తడిసిన ధాన్యాన్ని తీసుకోవాలని రైస్ మిల్లర్లతో సమావేశం ఏర్పాటు చేసి ఒప్పించేందుకు ప్రయత్నిస్తానని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీ శ్రీనివాస్, వివోఏ లు, రైతులు మోస్రా సాయరెడ్డి, నర్సయ్య, రాహుల్, వంశీ, గంగాధర్ పాల్గొన్నారు.

## నేడు నిజాంసాగర్ లో 2కె రన్ లో అందరూ పాల్గొనాలి ఎస్సై శివకుమార్

**సూర్య నిజాంసాగర్**



నేడు నిజాంసాగర్ లో జరిగే 2కె రన్ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు యువకులు, ప్రతి ఒక్కరూ అధిక సంఖ్యలో తరలి వచ్చి పాల్గొనాలని నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ అన్నారు.రాష్ట్రీయ ఏక్తా దివస్-సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగ 2కె రన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అన్నారు.శుక్రవారం ఉదయం 7. 30 గం.లకు ఈ కార్యక్రమం ప్రారంభం అవుతుంది అన్నారు. ఈ కార్యక్రమం జవహర్ నవోదయ విద్యాలయం నుండి నిజాంసాగర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వరకు కొనసాగుతుంది అన్నారు.

## రైతన్నను నిండా ముంచేసిన "మొంథా" తుపాన్

**సూర్య కమ్మర్ పల్లి**



రైతన్నలకు వాన గుబులు పట్టుకుంది. బుధవారం ఆగకుండా రాత్రి ఆకస్మాత్తుగా కురిసిన వర్షానికి రైతన్నను నిండా ముంచేసిన లిమొంథా " తుపాన్ ప్రభావంతో ధాన్యం తడిసి ముద్దయ్యింది. కమ్మర్ పల్లి మండల కేంద్రంతోపాటు కోనాపూర్, కోన సముందర్, బషీరాబాద్, అమీర్ నగర్, ఉప్లూర్ తదితర గ్రామాల్లో భారీ వర్షం కురిసింది. కొనుగోలు కేంద్రంలో కుప్పలను వర్షం నీరు చుట్టుముట్టింది. దీంతో రైతులు కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యం తడవకుండా ప్లాస్టిక్ టార్పాలిన్ కవర్లు తీసుకొచ్చి కప్పారు. కానీ భారీ వర్షం పడటంతో విక్రయానికి ఉంచిన ధాన్యం తడిసిపోయింది. వరదలో కొంత ధాన్యం కొట్టుకుపోయింది. రెండు మూడు రోజులుగా కొనుగోలు కేంద్రంలో ధాన్యం తూకాలు వేయడం లేదు. దీంతో వడ్ల నిల్వలు పేరుకుపోయాయి. వ్యవసాయ శాఖ అధికారి కావ్య క్షేత్రస్థాయిలో మండలం మొత్తం పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. మండల వ్యాప్తంగా సుమారు 350 మంది రైతులకు చెందిన 950 ఎకరాల్లో వరి పంట నష్టపోయింది అని తెలిపారు. అలాగే కోసిన ధాన్యం విషయంలో 200 మంది రైతులకు గాను 1500 క్వింటాళ్లు తడిసినట్టు గుర్తించమని తెలిపారు. ఇంకా పలు గ్రామాల్లో పంట నష్టం వివరాలు సేకరణలో ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. అధికారులు పంట నష్టాన్ని నమోదు చేసి, ప్రభుత్వం వెంటనే నష్టం వాటిల్లిన రైతులకు నష్టం పరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు.

## మంజూరైన దరఖాస్తులకు ఆమోదం

**-జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలో టీజీ ఐపాస్ ఆన్లైన్ మొత్తం దరఖాస్తులు పరిశీలించిన పరిశీలించి ఆమోదం చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 89వ DIPC సమావేశం గురువారం మినీ కాన్ఫరెన్స్ హాల్లో DIPC యొక్క ఛైర్మన్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ DIPC కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరిగింది. TG - IPASS ఆన్లైన్ మొత్తం దరఖాస్తులు (1511) దానిలో (1462) పరిశీలన (1462) ఆమోదం పొందినవి , (205) వివిధ కారణాల వలన తిరస్కరించబడినవి. T-PRIDE స్కీమ్ SCP కింద ఎజెండా అంశాలను చర్చించారు. (03) దరఖాస్తులు మంజూరైన పెట్టుబడి రాయితీ రూ. 8,93,203/- (ఎనిమిది లక్షల తొంబై మూడు వేలా రెండు వందల మూడు రూపాయలు) TSP (04) మంజూరైన దరఖాస్తులు పెట్టుబడి సబ్సిడీ మొత్తం రూ. 13,20,872/- నిధులు మంజూరి చేయబడినవి వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ లాలూ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫిజియోథెరపీ క్యాంపు ను సందర్శించిన విద్యాధికారి లింగాపురం రాజులు

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి భవిత సెంటర్ లో గురువారం ఎల్లారెడ్డి విద్య అధికారి లింగాపురం రాజులు సందర్శించారు అక్కడి భవిత సెంటర్లో నీ 7 గురు విద్యార్థులకు ఫిజియోథెరపీ నిర్వహించినట్లు తెలుసుకున్నారు. ఐ ఈ ఆర్ పి విద్యాధికారి లింగాపురం రాజులు మాట్లాడుతూ ఫిజియోథెరపీ, క్యాంపు కు 7గురు పిల్లలకు ఫిజియోథెరపీ సేవలను అభినందించారు, భవిత సెంటర్లో ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ అరుణ్ కు ప్రశంసించారు, ఫిజియోథెరపిస్ట్ ద్వారా దివ్యాంగ పిల్లలలో ఎదుగుదల వుంటుందని అన్నారు, అనంతరం తల్లిదండ్రులతో మాట్లాడుతూ భవిత సెంటర్ లో ఒక్క సంవత్సరం నుండి 18 సంవత్సరాల వరకు పిల్లలకు పెద్దలకు ప్రతి సోమవారం , గురువారం ఉచిత ఫిజియోథెరపీ క్యాంపును భవిత సెంటర్లో నిర్వహిస్తారని తెలిపారు సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత ఫిజియోథెరపీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించినారు. ఎల్లారెడ్డిలో మండల పరిషత్ కార్యాలయం ప్రక్కన ఏర్పాటు చేసిన భవిత సెంటర్లో ప్రతి గురువారం, సోమవారం, చిన్నపిల్లల నుండి 18 సంవత్సరాల యువతి యువకులకు ఫిజియోథెరపీ నిర్వహిస్తారని ఎవరైనా చుట్టుపక్కల ఉన్న గ్రామాల్లో ఉన్న అంగవైకల్యం కలిగిన వారిని ఈ భవిత సెంటర్ తీసుకువచ్చి ఉచితంగా ఫిజియోథెరపీ చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారుఈ కార్యక్రమంలో డాక్టర్ అరుణ్ . ఐ ఈ అర్ పి , ధ్యాగల వెంకటేశం సి జి వి శ్రీమతి పద్మ దివ్యంగా పిల్లలు పాల్గొన్నారు

# ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో 1 న చలో హైదరాబాద్..!

**- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కంతి పద్మారావు మాదిగ**

**సూర్య ఎల్లారెడ్డి**

ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో గురువారం ఎమ్మార్పీఎస్ కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు కంతి పద్మారావు మాదిగ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం వచ్చేనెల ఒకటో తారీఖున చలో హైదరాబాద్ మాదిగ బిడ్డ హైదరాబాదుకు రావాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ముఖ్య నాయకులతో కంతి పద్మారావు మాట్లాడుతూ భారతదేశ ప్రధాన న్యాయమూర్తి రామకృష్ణ గవాయి పై దాడి చేసిన వ్యక్తులపై



కఠిన చర్యలు తీసుకోవాలని వారిని చట్టపరమైన శిక్షలను విధించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాదులోని బషీర్బాగ్ నుండి సెక్రటేరియట్ వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తున్న క్రమంలో ప్రతి మండలంలోని గ్రామాలను మొదలుకొనిపల్లెల్లో ఉన్న ప్రతి మాదిగ జాతి నాయకులు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రతి మాదిగ బిడ్డ వచ్చేలా చూడాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో కంతి పద్మారావు మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు ఎల్లారెడ్డి మండల అధ్యక్షులు రామగుండం శివనందం మాదిగ ఎల్లారెడ్డి మండల ఉపాధ్యక్షులు మానేయ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సామేలు మాదిగ,పరువయ్య మాదిగ ,ఆగమయ్య మాదిగ, కాశయ్య, సంగయ్య ,సాయి, పాల్గొన్నారు

### తపస్వి రామారావు మహారాజ్ వర్ధంతి సందర్భంగా

# ఎమ్మెల్యే భూపతిరెడ్డి నివాళులు

**-త్వరలో బంజారా భవనానికి శంకుస్థాపన - తెలంగాణ యూనివర్సిటీలో ఎస్సీ హాస్టల్ మంజూరు**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బంజారా సోదరులతో కలిసి తపస్వి రామారావు మహారాజ్ 5వ వర్ధంతి సందర్భంగా ధర్పల్లి మండల కేంద్రంలో ఆయన విగ్రహానికి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ, బంజారా సోదరులందరికీ తపస్వి రామారావు మహారాజ్ ఆశీస్సులు, జగదాంబ మాత కరుణ ఎల్లవేళలా లభించాలని ఆకాంక్షించారు. బంజారాల హక్కులు, సంక్షేమం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని తెలిపారు. భూములు, ఇండ్లు, రిజర్వేషన్లు అన్నీ కాంగ్రెస్ హయాంలోనే లభించాయని, బంజారాల అభివృద్ధి కాంగ్రెస్ చేతనే



సాధ్యమవుతుందని పేర్కొన్నారు. త్వరలో మంత్రి లక్ష్మణ్ ఆధ్వర్యంలో జిల్లా బంజారా భవనానికి శంకుస్థాపన చేస్తున్నామని అన్నారు. తెలంగాణ యూనివర్సిటీలో ఎస్ టి హాస్టల్ భవనం మంజూరు చేయించామని త్వరలో శంకుస్థాపన చేసి భవనం నిర్మిస్తామని అన్నారు. మూడు మండలాల్లో బంజారా భవనాల నిర్మాణం త్వరలో పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే ధర్పల్లి మండల కేంద్రంలో బంజారా సోదరులు కోరిన కళ్యాణ మండపం నిర్మాణానికి అవసరమైన చర్యలు తక్షణమే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆర్మూర్ చిన్న బాల్రాజ్, మిట్టపల్లి గంగారెడ్డి, చెలిమెల నరసయ్య, సురేందర్ గౌడ్, మనోహర్ రెడ్డి, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు బాబు రామ్ నాయక్, మంగిత్య నాయక్, లౌడియ శ్రీనివాస్, రవి, లాల్ సింగ్, అలాగే వివిధ గ్రామాల బంజారా సోదరులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోయా కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సూర్య బోధన్**



బోధన్ మండలం కల్దుర్కి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో నాఫెడ్ ఆధ్వర్యంలో సోయా కొనుగోలు కేంద్రాన్ని డీసీసీబీ ఛైర్మన్ రమేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. సోయాకు కేంద్రం నిర్ణయించిన గిట్టుబాటు ధర క్వింటాలుకు రూ.5,328 చెల్లించనున్నట్లు తెలిపారు. జిల్లాలో 33 వేల ఎకరాల్లో సోయా సాగు జరిగిందని, కొనుగోలు చేసిన 72 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని హామీ ఇచ్చారు.నాణ్యమైన పంట మాత్రమే తీసుకురా వాలని, ఇతర రాష్ట్రాల నుంచి సోయా తెచ్చి విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. కార్యక్రమంలో తహశీల్దార్ విఠల్, టీపీసీసీ డెలికేట్ గంగా శంకర్, సొసైటీ ఛైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ జి. శరత్, బోధన్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చీల శంకర్, వైస్ ఛైర్మన్ వసంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు నాగేశ్వరరావు, ఇలైపు శంకర్, గణపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా బిసి మహిళా అధ్యక్షురాలిగా బాజ లలిత నియామకం

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షురాలిగా బాజ లలితని నియామకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సాప శివరాములు, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు నియామక పత్రం అందచేశారు. బిసి సంక్షేమ సంఘం మహిళా విభాగాన్ని క్షేత్ర స్థాయిలో బలోపేతమే లక్ష్యంగా మహిళా విభా గాన్ని పటిష్టం చేస్తామని ఈ సందర్భ ంగా తెలిపారు.

### స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలకై

## తలపెట్టిన ఎస్ఎఫ్ఐ బంద్ విజయవంతం

**- 8100 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్లను కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయాలి**

**- ఎస్ఎఫ్ఐ**

**- జిల్లాలో యూనివర్సిటీ, ఇంజనీరింగ్ కాలేజీలు, డిగ్రీ కళాశాలలు సంపూర్ణంగా బంద్**

**సూర్య బోధన్**



భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నిజాంబాద్ జిల్లాలో పెండిరగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని జిల్లాలోని ఉన్నత విద్యా సంస్థల్లో బంద్ సంపూర్ణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ బోధన్ కన్వీనర్ వాగ్మేరే విశాల్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి 8100 కోట్ల బకాయిలను కాంగ్రెస్ ప్రభుత్వం విడతల వారీగా దీపావళి లోపు 600 కోట్ల బకాయిలను విడుదల చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు రూపాయి కూడా విడుదల చేయకపోవడం దారుణమని ఆయన అన్నారు. ఒకపక్క స్కాలర్షిప్లు ఫీజు రీయింబర్స్మెంట్లు రాక విద్యార్థులు సర్టిఫికెట్ల కోసం యాజమాన్యాలను సంప్రదిస్తే ఫీజులు కడితేనే సర్టిఫికెట్లు ఇస్తామని చెప్పి యాజమాన్యాలు చెప్పడంతో ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలను విద్యార్థుల చదువుల కోసం అప్పుచేసి యాజమాన్యాలకు ఫీజులు కడుతున్న పరిస్థితి ఈ జిల్లాలో దాపరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో ఫీజు రియంబర్స్మెంట్లను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని యాజమాన్యాలు ప్రశ్నిస్తే విజిలెన్స్ దాడులు జరుపు తున్నారని అన్నారు. వెంటనే విద్యార్థుల హక్కు అయినటువంటి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని చేయకపోతే తీవ్ర ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కో- కన్వీనర్ వినయ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

**సూర్య- బిక్కనూర్**

మహిళా సమైక్య సంఘ సభ్యులు గ్రామాలలో నిరక్షరాశులయిన వారిని గుర్తించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని ఐకెపి ఏపిఎం సాయి లు మహిళా సమైక్య సభ్యులకు సూచించారు. వయోజన విద్యా కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని స్థానిక ఐకెపి కార్యాలయంలో మహిళా సమైక్య సంఘ సభ్యులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. 100% అక్షరాస్యత సాధించేలా మహిళా సమాఖ్య సభ్యులు వివరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు రాజమణి, కార్యదర్శి లక్ష్మి, కోశాధికారి సునీత, డిఎంజి సంగమేశ్వర్, సీసీలు వెంకటేశం, బాలచంద్రం, ప్రమోద్ రెడ్డి, సీఆర్పీలు దుర్గ, సంగీత, ఆయా గ్రామాల మహిళా సమైక్య సభ్యులు పాల్గొన్నారు

## అయ్యప్ప ఆలయంలో మాలాదారులకు నిత్య అన్నదానం

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్ర శివారులోని హర హర పుత్ర శ్రీ అయ్యప్ప ఆలయం లో నవంబర్ 16వ తేదీ నుండి అయ్యప్ప మాల ధరించిన భక్తులకు అన్న ప్రసాదాన్ని అందజేయడం జరుగుతుందని, అయ్యప్ప ఆలయ సేవా సమితి అధ్యక్షుడు వెంకట సుబ్బారావు చెప్పారు. గురువారం స్థానిక అయ్యప్ప ఆలయ ఆవరణలో ఆలయ కమిటీ సభ్యులు సమావేశాన్ని నిర్వహి ంచారు. అయ్యప్ప మాలదారులకు ఆలయ ప్రాంగణంలో అన్ని వసతులు కల్పించినట్లు, ఇతర ప్రాంతాల నుండి వచ్చే అయ్యప్ప మాలదారుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆయన వివరించారు. అయ్యప్ప సేవా సమితికి భక్తులు పెద్ద ఎత్తున విరాళాలు అందజేసి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, బోండ్ల శేఖర్, తాటిపాముల లింబాద్రి, మద్ది సూర్యకాంత్ రెడ్డి, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## భవిత కేంద్రంలో ఫిజియోథెరపీ చికిత్సలు

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్రంలోని స్థానిక భవిత కేంద్రంలో ఫిజియోథెరపిస్ట్ నవీన్ సాయి వివిధ గ్రామాలకు చెందిన తొమ్మిది మంది విద్యార్థులకు గురువారం ఫిజియోథెరపీ చికిత్సలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిజియోథెరపీ చేయడం వల్ల మానసిక ఉపశమనం కలుగుతుందని, ప్రతి మంగళవారం గురువారం ఫిజియోథెరపీ చికిత్సలు చేయడం జరుగుతుందని, ఫిజియో థెరపీ చికిత్సలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా వనరుల అధికారి రాజ గంగారెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ నరసిం హారెడ్డి, ఐఆర్పి మహేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, తల్లిదండ్రు లు రుక్మిణి,భిక్షపతి,భవాని పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో మహిళ ఆత్మహత్య

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని జంగంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని లక్ష్మి నగర్ తండాకు చెందిన లంబాడి శోభ (57) అనే మహిళ గురువారం తన ఇంట్లో ఎవరూ లేని సమ యంలో దూలానికి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కాగా శోభ గత కొంతకాలంగా మతిస్థిమితం సరిగా లేదని కుటుంబ సభ్యులు తెలిపారు. భర్త నారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న ట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు

## భారీ వర్షాలతో నిలిచిన రాకపోకలు

**సూర్య వేల్పూర్**

బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షాల కు గాను అంక్సాపూర్ పోచంపల్లి గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపో యాయి. పోచంపల్లి ముత్యాలమ్మ దేవస్థానం వద్ద ఉన్న వంతెన పై నుండి నీరు ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. పోలీస్ శాఖ వారు వెంటనే స్పందించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రాకపోకలను నిలిపివేశారు. అంక్సాపూర్ మీదుగా పోచంపల్లి వెళ్లేవారు పడిగెల గ్రామం నుండి వెళ్లాలని సూచించారు.

## ఓపెన్ హౌస్ అవగాహన సదస్సు

**సూర్య బీబీపేట్**

బీబీపేట్ మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతి భ పూలే గురుకుల పాఠశాల ల విద్యార్థులు ను గురువారం నాడు బీబీపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓపెన్ హౌస్ కార్యక్రమం గురించి. స్థానిక ఎస్ ఐ ప్రభాకర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి పౌరుడు ఒక్క పోలీసు అధికారి అని పోలీసు విలువలు ప్రాధాన్యత బాధ్యతల గురించి విద్యార్థులకు కు తెలపడం జరిగింది. అంతేకాకుండా పోలీస్ స్టేషన్లో ఉండే ఆయుధాల గురించి ,బాధ్యతల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిం ది. ఈకార్యక్రమంలో ఏ ఎస్ ఐ , పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.